



# కరపత్రం

SINCE 2014

ఆదివారం మార్చి 30 2025 | సంపుటి :0 | సంచిక : 167 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


### హైదరాబాద్ గుడిమల్కాపూర్‌లో కాల్పుల కలకలం..

## అదుపులో నిందితుడు

హైదరాబాద్: నగరంలోని గుడిమల్కాపూర్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి. గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్యాలెస్‌లో 'ఆనం మీర్జా' ఎక్స్‌పో జరుగుతోంది. ప్రదర్శనలో ఇద్దరు దుకాణదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే వారిలో ఒక దుకాణదారుడు గాల్లోకి కాల్పులు జరిపాడు. దీంతో ఎక్స్‌పోకు వచ్చిన సందర్శకులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. గాల్లోకి కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రజా ప్రయోజనాలే ముఖ్యం..

## ఖర్చుకు వెనకాడొద్దు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై సీఎం సమీక్ష నిర్వహించారు. హెచ్‌ఎండీఏ పరిధిలోని 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అదనపు భూసేకరణకు విషయంలో ఖర్చుకు వెనకాడవద్దని అన్నారు. ఈ సమీక్షలో సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రాజు, సీఎస్ శాంతి కుమారి, సీఎం కార్యాలయ ఉన్నతాధికారులు వి.శేషాద్రి, చంద్రశేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.



# గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనం..

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం చాలా బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ని ప్రార్థించారు. 83 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ అని ఆయన అన్నారు. చిన్న జ్వరానికే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనమని మండిపడ్డారు. ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం.. 2000 మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదని నిలదీశారు. గురుకులాల్లో చదువుతున్న దళిత, బహుజన విద్యార్థుల ప్రాణాలను రక్షించే చర్యలు చేపట్టాలని సూచించారు. చనిపోయిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.





### మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు.. ఆ ఆఫర్ మరో ఏడాది పొడిగింపు




మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్లు హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

2లో

### తెలంగాణలో మార్చి 31న పనిచేయనున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

తెలంగాణలో మార్చి 31న సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.



2లో

### కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం : ఎమ్మెల్సీ కవిత



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అవసరమైతే మేం కూడా ఢిల్లీకి వచ్చి, బీజేపీపై పోరాటం చేస్తాం కానీ, కాంగ్రెస్ పార్టీని మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని

2లో

# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం..

## గొప్ప ముందడుగు: భట్టి విక్రమార్క


హైదరాబాద్: తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. ఇవాళ హిమాచల్ రాజధాని శిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.



"థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి (జల విద్యుత్) వ్యయం తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ (జల విద్యుత్) ఉత్పత్తికి అనువుగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుంది" అని భట్టి తెలిపారు.

### తెలంగాణలో రూ.1000 కోట్లు దాటిన ఆస్తిపన్ను

### జీపీవోలుగా మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు.. తెలంగాణ ప్రభుత్వం జీవో



2లో

### మంత్రి హెలిప్యాడ్ కోసం ఆరబోసిన వడ్లు తీయాలంటున్నారు: రైతులు

సూర్యాపేట: మంత్రి ఉత్తమ్ కుమార్ పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ కోసం తమను ఇబ్బందులు పెడుతున్నారని పలువురు రైతులు తెలిపారు. హెలిప్యాడ్ కోసం ఆరబోసిన ధాన్యం తీయాలని అధికారులు హుకుం జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట నేరేడుచర్లలో ధాన్యం ఆరబోసుకున్న పొలం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.



2లో




## ప్రజాస్వామ్య ప్రక్రియపై కేంద్రం చిన్నచూపు : ప్రియాంక గాంధీ



పార్లమెంటులో సరైన చర్చలు జరగకుండా భాజపా అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు.
"గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా. ఏవిధంగానైనా చర్చలను అడ్డుకుకోవడమే వారి విధానంగా కనిపిస్తోంది. ఏదైనా అంశంపై విపక్షాలు నిరసనలు చేయబోయే సమయంలో వారిని రెచ్చగొట్టడం, విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం కొనసాగుతోంది" అని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు. ఎంపీల సాక్షిగా.. పార్లమెంటు కార్యకలాపాలను ప్రజాస్వామ్య ప్రక్రియలో కొనసాగించకుండా కేంద్రం అడ్డుకోవడం విచారకరమన్నారు.

## సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్.. 16 మంది మావోయిస్టుల మృతి



సుక్మా: దండకారణ్యంలో శనివారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది డీఆర్‌జీ విభాగానికి చెందిన వారిగా పేర్కొన్నారు. భారీగా ఆయుధాలు స్వాధీనం సంఘటనా స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే-47 రైఫిల్స్‌తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.
మావోయిస్టుల దుశ్చర్య.. ఐఈడీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వారు అమర్చిన ఐఈడీ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లే మార్గంలో మావోయిస్టులు గతంలో ఐఈడీ అమర్చారు. అడవిలో పండ్లు ఏరుకునేందుకు తన పిల్లలతో కలిసి వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వస్తుండగా.. అనుకోకుండా దానిపై కాలు వేయడంతో ఒక్కసారిగా అది పేలిపోయింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఆమెను దగ్గర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## సరిహద్దు అవతలి కుట్రలు..పిల్లల ప్రాణాలు తీస్తున్నాయి: జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం

సరిహద్దు అవతల పన్నుతున్న కుట్రల వల్ల తమ పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ చౌధరీ ఆవేదన వ్యక్తం చేశారు. హింసతో ఏమీ సాధించలేమనే విషయాన్ని తెలుసుకొని పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలని హితవు పలికారు. మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్న ఉగ్రవాదం అంతమై..మంచి పరిస్థితులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, ప్రభుత్వం కానీ, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం కానీ మన పిల్లల బలిదానాలను ఎప్పటికీ కోరుకోవు. సరిహద్దు అవతల పన్నుతున్న కుట్రల కారణంగానే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 30ఏళ్లుగా మనపై దాడులు చేస్తున్నా వారు ఏమీ సాధించలేదని.. ఉగ్రచర్యలకు భారత్ లొంగదని పాకిస్థాన్ గుర్తుపెట్టుకోవాలి. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల తనకు తానుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టుకుంటోంది" అని సురీందర్ చౌధరీ అన్నారు.సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్.. 16 మంది మావోయిస్టుల మృతి
కథువా జిల్లాలోని సఫియాన్ అడవిలో ఉగ్రవాదులతో రెండు రోజుల పాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రసంస్థ జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం)తో సంబంధం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోగా, ఒక డీఎస్పీతో పాటు నలుగురు సైనికులు గాయపడ్డారు. ఈ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోంది. మృతిచెందిన పోలీసులకు నివాళులర్పించిన అనంతరం సురీందర్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. కథువా జిల్లాలోని అడవుల్లో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో నేషనల్ సెక్యూరిటీ గార్డ్, బీఎస్ఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ బృందాలు గత ఐదు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇంకా ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు స్థానికంగా నక్కిఉన్నట్లు సమాచారం. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులు తమను మంచి నీళ్లు అడిగారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారికోసం వేట కొనసాగిస్తున్నాయి.

## జీపీవోలుగా మాజీ వీఆర్‌వోలు, వీఆర్ఏలు.. తెలంగాణ ప్రభుత్వం జీవో

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: గ్రామ పాలన అధికారులుగా మాజీ వీఆర్‌వోలు, వీఆర్ఏల నియామకంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. విధివిధానాలు, అర్హతలు ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ జీవో ఇచ్చింది. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్‌వోలు, వీఆర్ఏలకు జీపీవోలుగా అవకాశం కల్పించనుంది. ఇంటర్‌తో పాటు ఐదేళ్లు వీఆర్‌వో లేదా వీఆర్ఏగా అనుభవం ఉన్నవారు దీనికి అర్హులు. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందని జీవోలో ప్రభుత్వం పేర్కొంది.

## మంత్రి హెలిప్యాడ్ కోసం ఆరబోసిన వడ్లు తీయాలంటున్నారు: రైతులు

మొదటిపేజీ తరువాయి
అయితే.. దీనిపై నేరేడుచర్ల ఎమ్మార్వో సైదులు స్పందించారు. "గతంలో రెండు, మూడు సార్లు నేరేడుచర్లలో హెలిప్యాడ్ స్థలం ఇక్కడే ఏర్పాటు చేశాం. ఇవాళ మంత్రి వస్తున్నారని రైతులతో మాట్లాడాం. వారి అంగీకరించారు.
హెలిప్యాడ్ స్థలం కోసం రైతులు ఎవర్నీ ఇబ్బంది పెట్టలేదు. రైతులను ఇబ్బంది పెడుతున్నామంటూ కొంతమంది సోషల్ మీడియాలో వీడియోలు పోస్టు చేశారు. రైతులతో మాట్లాడిన తర్వాతే ధాన్యం తీయాలని చెప్పాం" అని వివరణ ఇచ్చారు.

## మయన్మార్ భూకంప మృతులు.. భారతీయులెవరూ లేరు : కేంద్రం




ఇంటర్నెట్ డెస్క్: భూకంప విలయంతో మయన్మార్‌లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటికే మృతుల సంఖ్య వెయ్యి దాటినట్లు మయన్మార్ ప్రభుత్వం వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 2వేలకు పైగా ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఇప్పటివరకైతే మరణించిన వారిలో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. భూకంప బాధిత దేశానికి మానవతా సాయంలో భాగంగా అత్యవసర సామగ్రి, సహాయక సిబ్బందిని పంపిస్తున్నట్లు తెలిపింది.
"మయన్మార్‌లో ప్రకృతి విపత్తు చోటుచేసుకున్న వెంటనే ప్రధాని మోదీ స్పందించారు. ఆపదలో ఉన్న మయన్మార్ ప్రజలకు, ప్రభుత్వానికి అన్నివిధాలా తోడ్పాటు అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈరోజు కూడా సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో ప్రధాని మోదీ మాట్లాడారు. బాధిత కుటుంబాలకు భారత్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఉదయం 'ఆపరేషన్ బ్రహ్మ' ప్రారంభించాము. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని భారత వాయుసేన విమానాల్లో పంపిస్తున్నాం.
మయన్మార్ గర్భంలో ఏముంది?.. ఏమిటీ సగాయింగ్ ఫాల్ట్?
సహాయక సామగ్రి చేరవేతకు భారత నౌకాదళాన్ని రంగంలోకి దించాం. నాలుగు నౌకలను సిద్ధం చేయగా.. ఐఎన్ఎస్ సావిత్రి, ఐఎన్ఎస్ సాత్పురలు ఇప్పటికే బయల్దేరాయి. భూకంపంతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి జాడ గుర్తించేందుకు నాలుగు రెస్క్యూ శునకాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటాయి. వీటికితోడు ఆగ్రా నుంచి 118 మందితో కూడిన బృందం మయన్మార్‌కు వెళ్లనుంది. క్షేత్రస్థాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించనుంది" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.

## దేశ వ్యతిరేక సంస్థల నుంచి కునాల్‌కు నిధులు: శివసేన



ముంబయి: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాపై శివసేన నేత రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. విదేశాల్లోని భారత వ్యతిరేక సంస్థల నుంచి స్టాండప్ కమెడియన్ కునాల్ నిధులు పొందుతున్నారని ఆరోపించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర అధికార నాయకుల గురించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నందుకు విదేశాలలోని భారత వ్యతిరేక ఉగ్ర సంస్థలు, ఖలిస్తానీ గ్రూపులు కునాల్‌కు డబ్బులు ఇస్తున్నాయని అన్నారు. వీటి ద్వారా ఆయనకు వచ్చిన నగదుకు సంబంధించిన 300 స్క్రీన్‌షాట్‌లు ఉన్నాయని..వాటిని పోలీసులకు అందజేస్తానని రాహుల్ పేర్కొన్నారు.
సభలో మాట్లాడటానికి సమయమిస్తే రాహుల్ వియత్నాంలో ఉన్నారు: అమిత్ షా
నిజం తెలియాలంటే అధికారులు కునాల్ యూట్యూట్ ఖాతాను డీమోనిటైజ్ చేసి, పరిశీలించాలని డిమాండ్ చేశారు. మన దేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం కొన్ని దేశాలకు నచ్చలేదని.. అందుకే కునాల్ వంటి కొందరికి డబ్బు ఆశచూపి ప్రజల్లో మన నాయకులను తప్పుగా చూపించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. అతడికి సంబంధించిన ఆర్థి లావాదేవీలను నిలిపివేయాలని..వాటిని నిఘా వేయాలని డిమాండ్ చేశారు. కాగా శిందేపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కామెడీ షో రికార్డు చేసిన ప్రదేశం బుకింగ్ డబ్బు మాతోశ్రీ నుంచి, ఉద్ధవ్ ఠాక్రే నుంచి వచ్చిందని శివసేన నేత సంజయ్ నిరుపమ్ ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే.
మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే పై ఇటీవల కునాల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనపై పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా.. ఏప్రిల్ 7వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కునాల్ తన షోలో ప్రత్యేకంగా ఎవరినీ ప్రస్తావించలేదని అతడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, ఈ కేసులు మహారాష్ట్రలో నమోదైనప్పటికీ తమిళనాడుకు చెందిన వ్యక్తి కావడంతో మద్రాసు హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. తాజాగా ముంబయిలో ఆయనపై మరో మూడు కేసులు నమోదైనట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు.. ఆ ఆఫర్ మరో ఏడాది పొడిగింపు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్లు హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం రాత్రి 11 గంటల వరకే నడుస్తున్న మెట్రోరైళ్లు.. ఏప్రిల్ 1 నుంచి రాత్రి 11:45 గంటల వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అంటే టెర్మినల్ స్టేషన్ నుంచి చివరి రైలు ఇకపై రాత్రి 11.45 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే ఈ మారిన వేళలు అమల్లో ఉంటాయని చెప్పారు. టెర్మినల్ స్టేషన్‌ల నుంచి ఆదివారం మొదటి రైలు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.
సూపర్ సేవర్ హాలిడే ఆఫర్.. ఏడాది పొడిగింపు
ఏప్రిల్ 2024లో ప్రారంభమైన సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ ఆఫ్-పీక్ వేళల్లో స్మార్ట్ కార్డులపై ఇచ్చే తగ్గింపు మార్చి 31తో ముగియనుంది. ఈ ఆఫర్‌తో 20 ట్రిప్పులకు డబ్బులు చెల్లించి 30 ట్రిప్పులు ప్రయాణించేలా అవకాశం కల్పించారు. తాజాగా ఈ ఆఫర్‌ను మరో ఏడాది పొడిగిస్తూ హైదరాబాద్ మెట్రో నిర్ణయం తీసుకుంది. 2026 మార్చి 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని సంస్థ పేర్కొంది.

## తెలంగాణలో మార్చి 31న పనిచేయనున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో మార్చి 31న సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. పైగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది. కాగా, 30, 31 సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

## తెలంగాణలో రూ.1000 కోట్లు దాటిన ఆస్తిపన్ను వసూళ్లు

మొదటిపేజీ తరువాయి
జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది.
రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మార్చి 30, 31న సెలవులైనప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది. రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచించింది.

## గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

మొదటిపేజీ తరువాయి
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం చాలా బాధాకరం. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. 83 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే కూడా కనీస
పెద్ద శంకరంపేట మండలం చీలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ కుమార్ (14) సిర్గాపూర్ మండలం పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆహారం బాగోలేకపోవడంతో వారం రోజులుగా అతను సరిగ్గా భోజనం చేయడం లేదు. దీంతో విద్యార్థి ఆరోగ్యం విషమించింది. ఈ విషయాన్ని నిఖిల్ తల్లిదండ్రులకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశాడు. కంగారుపడిపోయిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాలకు చేరుకుని.. నిఖిల్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. నారాయణఖేడ్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. సంగారెడ్డికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడ ప్రైవేటు ఆస్పత్రిలో పరీక్షలు చేసిన వైద్యులు.. పరిస్థితి విషమంగా ఉందని.. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం విద్యార్థి నిఖిల్ మృతిచెందాడు.

## కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం : ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి
కామారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్ చేసిన నిజామాబాద్ జిల్లాలోనే ఒక్క బీసీ బిడ్డకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వంచించిందని అన్నారు. అలవిగాని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. చరిత్రలో నిలిచిపోయే పనులు చేయాలి కానీ చరిత్ర హీనులుగా మిగలవద్దని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీ చరిత్రహీనులుగా మిగిలిపోతుందని అన్నారు. బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత చోటే భాయ్%ౕా% బడే భాయ్‌కి అప్పగించారని తెలిపారు. కోర్టులకు వెళ్తారా%ౕా% లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కాళ్ల మీద పడతారా అనేది తమకు సంబంధం లేదని.. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు
కానీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణలో కంటే ఎక్కువగా ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ ఎందుకు దొరకడం లేదని ప్రశ్నించారు. బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్‌మెంట్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని కోరారు. రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన కులగణన నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదని అన్నారు. 4,500 కోట్లు గంగలో పోశారు కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదని అన్నారు. కులగణన చెయ్యబోమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి బీసీలను వంచించిందని చెప్పారు. తెలంగాణ చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులను తక్షణమే పార్లమెంటు పాస్ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ బిల్లులను ఆమోదించడానికి తెలంగాణ బీజేపీ ఎంపీలు పార్లమెంటులో గళమెత్తాలన్నారు.

# ఇది ఉగాది..యుగాది

గజెల్లి రాజేంద్ర ప్రసాద్, కోరుట్ల

**ఉగాది పండుగ పూర్తి రూపం**
**" ఉగాది " అనే పదం " యుగం " (యుగం) మరియు " ఆది " (ప్రారంభం) అనే రెండు పదాల కలయిక .**

ఉగాది అనే పదం యుగాది కి వ్యవహార నామం.దీనిని సంవత్సరాది అని కూడా పిలుస్తారు.ఇది హిందూ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర ప్రారంభ దినోత్సవం. ఉగాదిని భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలలో ఉగాది గా జరుపుకుంటారు.దేశంలోని అన్ని ప్రాంతాల్లో కూడా ఉగాదిని జరుపుకుంటారు. మహారాష్ట్రతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్లో గుడి పడ్వా అని అంటారు.ఈ భారత క్యాలెండర్ చక్రం వాస్తవానికి 60 సంవత్సరాలు కలిగి ఉంటుంది.ప్రతి సంవత్సరానికి ఒక పేరు పెట్టబడింది. ప్రతి సంవత్సరం మొదటి రోజును 'ఉగాది' అంటారు.

**- ఉగాది పద వ్యుత్పత్తి**




ఉగాది అనే పదాన్ని రెండుగా విభజించవచ్చు. ఉగా అంటే నక్షత్రాల గమనం మరియు ఆది అంటే ప్రారంభం. యుగ ప్రారంభం ఈ ఉగాది రోజునే జరిగింది.ఉగాదిని హిందూ చాంద్రమాన క్యాలెండర్ నెల చైత్ర మొదటి రోజున ఉత్సవంగా పాటిస్తారు.భారతీయులు,హిందువులు ఈ చంద్ర మాన క్యాలెండర్ నే పాటిస్తారు.ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న ఈ క్యాలెండర్ బ్రిటిష్ కాలంలో ప్రవేశ పెట్టబడింది.ఆంగ్లేయులు తమకు తెలిసిన గ్రెగోరియన్ క్యాలెండర్ ను తమ పాలనా కాలంలో మన దేశం పై రుద్దారు.మన ఉగాది పర్వ దినం ఈ గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి చివరిలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వస్తుంది. ఇది కొన్నిసార్లు అమావాస్య తర్వాత 27వ నక్షత్రంరేవతితో మొదలవుతుంది.మనదేశంతో పాటు మరికొన్ని దేశాలు ఉగాదిని జరుపుకుంటారు. భారత్ లాగే మారిషస్‌లోఉగాది జాతీయ ప్రభుత్వ సెలవుదినం.

**- ఉగాది చరిత్ర గురించి కొంచెం**

హిందూ పురాణాల ప్రకారం, బ్రహ్మ దేవుడు ఈ రోజున విశ్వాన్ని సృష్టించాడు. తరువాత ఆయన రోజులు, వారాలు, నెలలు మరియు సంవత్సరాలను సృష్టించాడు. కాబట్టి, ఉగాది విశ్వం యొక్క సృష్టికి మొదటి రోజు అని నమ్ముతారు.

**- ఇది విశ్వావసు నామ సంవత్సరం**

భారతీయులు ఈరోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని పండగ ప్రారంభిస్తారు.ఈరోజు 30 మార్చ్ 2025 సం.తో ప్రారంభమయ్యే విశ్వావసు నామ సంవత్సరం రోజు అందరికీ ఉగాది శుభాకాంక్షలు.

## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చ్ 29.**
సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం కొరకు దరఖాస్తు అందజేయడానికి గడువు తేదీ ఏప్రిల్ 15 వరకు పొడగించినట్లు రామగుండం-3 ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తెలిపారు.దీనికోసం సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా కోరారు.ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు 60,000 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## పంటలు ఎండే ప్రమాదం...



**- నీటి విడుదల చేసి రైతులను ఆదుకోండి...**
**- అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు సతీష్...**

**కరపత్రం శంకరపట్నం మార్చి 29**
సాగునీ రంధక వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, శాఖ పరంగా రైతులకు సాగునీరు అందిచేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని రైతుల ఆధ్వర్యంలో రైతుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సాగునీటి విడుదల కోసం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం ,శంకరపట్నం మండలంలో, ఈనెల 31 తరువాత ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా అందించే సాగునీరు ప్రభుత్వం నిలిపివేస్తుందని ప్రకటనలు వెలువడడంతో, శంకరపట్నం మండలంలోని చివరి ఆయకట్టు రైతులైన కల్వల ,గద్దపాక ,అరకండ్ల కాచాపూర్, ధర్మారం కన్నాపూర్ ముత్తారం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వేసిన పంటలు సాగునీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని, ఏప్రిల్ 20వ తేదీ వరకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు, శాఖ శాఖ పరంగా రైతులకు అండగా నిలిచి వేసిన పంటలు ఎండిపోకుండ చూసి రైతుల కుటుంబాలను ఆదుకోవాలని, శంకరపట్నం తాసిల్దార్ బత్తుల భాస్కర్ కు రైతుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన తాసిల్దారు భాస్కర్. రైతుల వినతి పత్రాన్ని శాఖ పరంగా తన వంతు సహాయ సహకారాలు అందించి, రైతులు విన్నవించిన సాగునీటి విన్నపాన్ని నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చినట్లు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రవి, కన కం శంకర్, దేవునూరి మల్లేశం, మహిపాల్ రెడ్డి, ఓదెల రాజయ్య, తోపాటు వివిధ గ్రామాల రైతుల, తదితరులు ఉన్నారు.

# ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి

**- మిషన్ భగీరథ తో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందించిన ఘనత కేసీఆర్ ది**
**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కరపత్రం ప్రతినిధి వీణవంక మార్చి 29**
ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించని వారికి దేశాన్ని పాలించే అర్హత లేదు..

**- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**




**కరపత్రం శంకరపట్నం మార్చి 29**
మహనీయులను, రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు దేశాన్ని పాలించే అర్హత లేదని, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా శనివారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన నియోజవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలు క్షమించరన్నారు. మహనీయుల చరిత్రను మరుగునపర్చాలనే కుట్రలో భాగంగానే వారిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పార్లమెంట్ వేదికగా అమిత్ షా మహాత్మాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేనికి సూచిక అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టకుండా ప్రధాని నరేంద్ర మోడీ సహా ఆ పార్టీ ఎంపీలంతా మౌనం దాల్చడంతో షా వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ సమర్థించినట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు. మహనీయులను అవమానించే వారికి, రాజ్యాంగాన్ని కించపర్చే వారికి దేశాన్ని పాల్పించే అర్హత లేదన్నారు. మహనీయులపై సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచారకార్యక్రమాలునిర్వహించాలని,పార్టీశ్రేణులంతా భాగస్వాములైన బీజేపీ తీరును గండగడుతూ ప్రజలను జాగృతపర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పథకాల అమలు విషయంలో ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటు వారి సమస్య పరిష్కారానికి పాటుపడినప్పుడు వారి మన్ననలు పొందగలుగుతామని, మనం అందుబాటు లేకుంటే ప్రజలను మనల్ని మర్చిపోతారన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మద్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, జెల్ల ప్రభాకర్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, దేవేంద్ర, సత్యారెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఎం రాజేశం, తాట్ల వీరేశం, సురేందర్, పాశం రాజేందర్ రెడ్డి, హన్మంతరెడ్డి, నారాయణరెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, అంజిత్ రావు, రామిడి తిరుపతి, సందీప్ కుమార్, బండిపల్లి రాజు, శ్రీనివాస్ రెడ్డి, బండారు రమేశ్, మాచర్ల ఆంజనేయులు, పోలు రమేశ్, రాము, తమ్మనవేణి రమేశ్ కుమార్ యాదవ్,కోంద్ర సురేష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్లు లేని గ్రానైట్ త్రవ్వకాలను సీజ్ చెయ్యాలి

**- గనులు మరియు భూగర్భ శాఖ అధికారి గారికి వినతి పత్రం అందజేసిన**
**- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం**

**కరపత్రం పతినిధి జమ్మికుంట మార్చి 29**
ప్రభుత్వ భూమా, లేక రైతుల భుమా, అనే ఆలోచనలు లేకుండా తవ్వుకున్నామా, అమ్ముకున్నామా అనే విధంగా కొంత వరకు పరిమిషన్ను తీసుకొని ఆ కొండలు మొత్తమే లేకుండా చేస్తున్నారు. ఇనామ్ భూములు, అసైడ్ భూములు, లావాని పొట్ట, వాప్ బోర్డ్ దేవుడు మాన్యం లాంటి తేడ లేకుండా ఎక్కడిక్కడ కనబడిందల్లా దోచుకోవడమే ఈ గ్రానైట్ యాజమాన్యాలు చేస్తున్న దందా కరీంనగర్ జిల్లాలోని పలు మండలాలలో అనగా మానకొండూర్, చెంబెర్ల, మొలంగూర్, కొతగట్టు, చింతలపల్లి, భేతిగల్, రంగాపూర్, లాంటి ప్రాంతాలలో అనేక ఎతైనకొండలను కొంత వరకు పరిమిషన్ తీసుకోని మొత్తమే లేకుండా తవ్వకాలు జరిపి కొన్ని కోట్ల రుపాయలకు ఇతర ప్రాంతాలకు ఆము కుంటున్నారు. ఈ యొక్క తవ్వకాలలో భాగంగా అనేక వాన్య జీవులు తమ స్థావరాలను వదిలి గ్రామాలకి వెళ్తున్నాయి. సహజ వనరులు ప్రజల అందరికి ఉపయోగకరంగా ఉంటాయి అని వింటే ఈ గ్రానైట్ పేరుతో ఉపయోగించుకో లేకుండా మారుతున్నా ఇల చేస్తే మన ప్రాంతాలకు భూ ప్రకంపనాలు వచ్చే సూచనలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ అంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటే ఇక్కడ గ్రానైట్ ను నివేద దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. కావున 2018 2025 నాటికి ఎంత గ్రానైట్ ఎగుమతి చేసారో వివరణ బహిరంగంగా తెలియజేయ్యాలి. ఈ యొక్క కొండలను తవ్వడానికి గోరంత అనుమతులు తీసుకోని, ఆ కొండలే మొత్తం లేకుండా చేస్తున్నారు. అయితే ఎలా అక్రమంగా తరలించే గ్రానైట్ కి ప్రభుత్వనికి ఎంత సివరేజ్ చెల్లిస్తున్నారో బహిరంగంగా రికార్డులతో చెప్పాలి. కొన్ని రానైట్ క్వారీలు సిసరేజ్ ఎగొట్టి ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండికొడుతున్నారు. వాటి అంతటికి కారణం గ్రామ స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఇందులో ఉంది, ఆక్రమంగా పరిమిషన్ లేకుండా ఉన్నటువంటి గ్రానైట్ క్వారిలపై విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి పర్మిషన్లు ఎంత వరకు ఉన్నాయో అంత ఎరకే తవ్వకాలు జరిపి చూసి సినరేజి చెల్లించని క్వారీలను మరియు దీనికి సహకరించిన గ్రామ స్థాయి అధికారుల నుండి రాష్ట్ర స్థాయి అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోని, ఆ యొక్క క్వారిలను సిక చేయాలనీ హెచ్చరిస్తునాము. లేని ఎడల మైనింగ్ కార్యలయాల ముందు ధర్నాలు చేస్తామని తెలియజేస్తునాము,


శ్రీయుత గౌరవనీయులైన గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, కరీంనగర్ గారికి

విషయం:- కరీంనగర్ జిల్లాలోని పలు మండలాలలో అక్రమంగా నెలకొల్పిన గ్రానైట్ క్వారీలను సీజ్ చేయుట గురించి.

ఆర్యా !

[illegible]

ఇట్లు
గట్టు సాయి రాం,
టౌన్ & మండలం: జమ్మికుంట,
జిల్లా: కరీంనగర్.
సెల్ నెం. 97047 06634.

Office of Asst. Director of Mines & Geology KARIMNAGAR

## రవీందర్ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాకర్స్..

**కరపత్రం శంకరపట్నం మార్చి 29**
ప్రముఖ వ్యాపారి సామాజిక వేత్త వర్ధిని రవీందర్ రావు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు శనివారం తెలిపినట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి ,సామాజికవేత్త బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వర్ధినేని రవీందర్ రావు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో రవీందర్ రావు నివాసంలో హుజురాబాద్ వాకర్స్ అభిమానుల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, బిఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాజాపూర్ ప్రజలకి నేనున్నా అంటూ భరోసా ఇచ్చిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చ్ 29.**
రాజాపూర్ ప్రజలు ఓసిపి2 ఉపరితల గని వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను,ఇబ్బందులను తెలుసుకునేందుకు ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేరుగా తమ గ్రామానికి రావడం పట్ల గ్రామ ప్రజలు తమ సంతోషం వ్యక్తం చేసారు.సింగరేణి సంస్థ నిర్వహించే బ్లాస్టింగ్ ల వల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,పడుతున్న కష్టాలను ఈ సందర్భంగా మంత్రి కి తెలియజేశారు.తాము ఎన్ని సార్లు తమ ఇబ్బందులను సింగరేణి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా కూడా వారు పట్టించుకోవడం లేదని మంత్రికి తెలియజేశారు.ఇది విన్న వెంటనే మంత్రి నేరుగా కలెక్టర్ కి ఫోన్ ద్వారా రాజాపూర్ ప్రజల సమస్యలకీ మార్గం చూపాలని రాజాపూర్ రైతులను నేరుగా



కలవాలని మంత్రి ఆదేశించారు. రాజాపూర్ రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.రాజాపూర్ గ్రామానికి సంబందించిన రిపోర్టు ను తనకి అందజేయాలన్నారు.ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించి న్యాయం చేసేలా చేయాలన్నారు.రాజాపూర్ ప్రజలకి అండగా నేనున్నాను అని మంత్రి చెప్పడంతో గ్రామ ప్రజలు తమ హర్షద్వానాలతో తమ హర్షాన్ని వ్యక్తం చేసారు.తన ప్రజల శ్రేయస్సు కోసం తాను అన్ని విధాలా పాటుపడతానని పునరుద్గాటించారు.మా శ్రీధర్ బాబు మాకోసం వచ్చాడని మహిళలు,వృద్దులు శ్రీధర్ బాబు ని పలకరించగా వారితో ఆప్యాయంగా మాట్లాడారు.ఏ మాత్రం అధైర్య పడవద్దని మీ బిడ్డ మీ కోసం ఉన్నాడని తెలియజేశారు.దాదాపు గంటసేపు దాక జరిగిన ఈ సమావేశం లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రజలతో మమేకమవుతూ నిలబడి నిరాడంబరంగా మాట్లాడారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మంత్రి తో తమ ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసినందుకు రాజాపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగిరి అధ్యక్షులు రొడ్డబాపన్న,మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క,రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేనే హస్పటల్ అధినేత బంగారి స్వామి కన్ను పడితే అంతే భూములు మటుమాయం

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది
కరీంనగర్ : సామాన్యుల భూమిని కబ్జా చేస్తే అడిగేవారే ఉండరూ అనుకున్నారో ఏమో గాని కరీంనగర్ పట్టణంలోని సర్వే నెంబర్ 100 లో ఉన్న దళితుల భూమిపై రెనె హాస్పిటల్ అధినేత డాక్టర్ బంగారి స్వామి కన్ను పడింది. ఇక అంతే అతని మామ పెద్దపెల్లి రాజనరసింహ కలిసి నకిలీ డిగ్రీతో బంగారి స్వామి భార్య రజిని ప్రియదర్శిని, అత్త శుశీల, బామ్మర్ది రవి లకు మామ రాజనరసింహ రిజిస్ట్రేషన్ చేసుకుని దొడ్డి దారిలో తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు వెళితే బంగారి స్వామి తనకు ఫ్రెండ్ అని అందులో హాస్పిటల్ కడితే తనకు షేర్ ఉంటుందని తమతోనే బహిరంగంగా చెప్పినట్టు బాధితులు ఆరోపించారు.
ఈ సంధర్భంగా నారాయణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలోని సిరిపురం కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 100 లో 1.21 ఎకరాల భూమికి దళితుడైన గడప పర్వతాలు అనే వ్యక్తి 1954 కాస్రా నుండి ప్రస్తుతం వరకు పట్టా కలిగి ఉండగా, 1980 లో గడప పర్వతాలు మరణించారు. తన






తదనంతరం ఏకైక వారసురాలైన లింగంపల్లి పోచమ్మ తన తండ్రి నుండి వచ్చిన 1.21 ఎకరాల భూమికి రెవెన్యూ శాఖలో పోచమ్మ కి ప్రొసీడింగ్ కూడా ఉంది. పోచమ్మ గత సంవత్సరం మరణించడంతో ఆ భూమి పోచమ్మ కొడుకుకు చెందాల్సి ఉందగా, పోచమ్మ మరణంతో కథ మలుపుతిరిగింది. కాలిగా ఉన్న ఎస్సిల భూమిపై కన్నేసిన రేనే ఆసుపత్రి యాజమాన్యం ప్రముఖ డాక్టర్ బంగారి స్వామి మామ పెద్దపెల్లి రాజనరసింహ ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని బెజ్జంకి కొండయ్య ద్వారా 23 గుంటల భూమిని కొనుగోలు చేసి, దాని నుండి నకిలీ డిగ్రీ పొంది. రాజనర్సింహ భార్య శుశీల, కొడుకు రవి, బంగారి స్వామి భార్య రజినిప్రియదర్శిని పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ భూమి డాక్టర్ బంగారు స్వామికి సంబంధించినదని గతంలో బోర్డు కూడా పెట్టుకున్నారు. ఇది గమనించిన పోచమ్మ కుమారుడు లింగంపల్లి నారాయణ తన భూమిని కబ్జా దారుల నుండి కాపాడాలని రెండు సంవత్సరాల నుండి పోరాడుతూనే ఉన్నాడు. బంగారి స్వామి ఆర్థిక బలం తో తన అనుచరులతో బెదిరిస్తూ దాడులకు యత్నించారనీ తెలిపారు.
మరోసారి పెద్దపెల్లి రాజనరసింహ పేరుతో దొడ్డి దారిన బంగారి స్వామి బోర్డు పెట్టడంతో ఓపిక నశించి తని భూమి వద్దకు వెల్లి మీడియాని సంప్రదించారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉంటామని, అధికారులు ఇప్పటికైనా అధికారులు తమ భూ రికార్డులను పరిశీలించి బంగారి స్వామి అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు:

**- పాఠశాల కరస్పాండెంట్ ఎండి. ఇస్మాయిల్:**

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రముఖ పాఠశాల యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ హైస్కూల్లో వైభవంగా ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.30.3.2025 ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని 29 .3. 2025 శనివారం రోజున యూనివర్సల్ పాఠశాలలో ఉగాది సంబరాలు నిర్వహించడం జరిగింది. చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో అలంకరించుకొని చైత్ర మాసంలో రాబోయే విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉగాది పచ్చడి, భక్షాలు,




పాయసం, పిండి వంటలు తయారు చేసి అందరికీ పంచారు. విద్యార్థులు వారి ఉపన్యాసంలో ఉగాది పచ్చడిలోని రుచులైన తీపి, పులుపు,చేదు, కారం, వగర ఉప్పు లాంటి రుచుల లాగే మన జీవితంలో కూడా సంతోషం, దుఃఖం, బాధ, నవ్వు,చమత్కారం ఉంటాయి. అన్నిటిని అధిగమిస్తూ లక్ష్యం చేరడమే దీని పరమార్థం వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి. ఇస్మాయిల్,



ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ మాట్లాడుతూ..... ప్రతి పండగ ఒక సందేశాన్ని అన్ని పండగలు అందరం కలిసి జరుపుకోవాలని, విద్యార్థులకు వారి అమూల్య సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో పథకాలు సాధించిన వడ్డేపల్లి నవీన ను అభినందించిన హిందూ, దళిత, బహుజన,సంఘాలు...

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది
ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బిళ్లాస్పూర్ పట్టణం లో జరిగిన "ఉషు"జాతీయ స్థాయి పోటీలో పాల్గొని రెండు పథకాలు ఒక్క ఈవెంట్ లో సిల్వర్ మెడల్, మరో ఈవెంట్ లో బ్రాంజ్ మెడల్ సాధించి తిరిగి స్వంత పట్టణం రామగుండం కి విచ్చేస్తున్న కుమారి ఒడ్డేపల్లి నవీన కు రామగుండం రైల్వే స్టేషన్లో స్వాతం పలికి ఘనంగా సన్మానించిన భవాని యూత్ అధ్యక్షులు నల్లి నరేష్, బిజెపి రామగుండం ఎన్టిపిసి మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ కుమార్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్, రాజేష్ ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు




భూష్పక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ.... ఈ అద్భుతమైన విజయానికి కృషి చేసినటువంటి కరాటే మాస్టర్ వడ్డేపల్లి సురేష్ కి, బోయపోతు రాము కి హృదయపూర్వక అభినందనలనీ,వారి భవిష్యత్ ప్రయత్నాలన్ని విజయవంతం కావాలని, రాబోయే రోజుల్లో ఇంకా అనేక పథకాలు రామగుండం నియోజవర్గ ప్రాంతానికి తీసుకురావాలని, ఆక్షిస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్,కాంగ్రెస్ నాయకులు బాల్వాన్ సింగ్,భూషిపాక సదానందం, లంకా దాసరి సతీష్, లక్ష్మణ్ తదితరులు అధిక సంఖ్యలో మిత్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఇన్స్పైర్ విద్యార్థులు.




**కరపత్రం బాన్సువాడ మార్చి 29:**
ఏకలవ్య ఒలంపియాడ్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ ఐఐటి పరీక్షల్లో గాంధారి మండలంలోని సర్వాపూర్ ఇన్స్పైర్ బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు అశ్రాఫ్, జ్ఞాన శ్రీ లకు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రామకృష్ణ మఠ్ అధ్యక్షులు బోదయనంద విద్యార్థులకు మెమొటోలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఒలంపియాడ్ ఐఐటి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మారుమూల ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ వినయ్ ,సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఇన్స్పైర్ విద్యార్థులు.



**కరపత్రం బాన్సువాడ మార్చి 29:**
ఏకలవ్య ఒలంపియాడ్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ ఐఐటి పరీక్షల్లో గాంధారి మండలంలోని సర్వాపూర్ ఇన్స్పైర్ బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు అశ్రాఫ్, జ్ఞాన శ్రీ లకు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రామకృష్ణ మఠ్ అధ్యక్షులు బోదయనంద విద్యార్థులకు మెమొటోలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఒలంపియాడ్ ఐఐటి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మారుమూల ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ వినయ్ ,సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు




**కరపత్రం కామారెడ్డి మార్చి 29:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై మాట్లాడుతూ కుల సంఘాల ఒత్తిడితోనే ప్రభుత్వం తలగి అసెంబ్లీలో రెండు బిల్లులు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం చేసిన కులగలను గ్రామపంచాయతీల వారిగా జాబితాను ప్రదర్శించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముజీబుద్దీన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, నర్సింలు గౌడ్, రమేష్ యాదవ్ శివకుమార్ సూరి, సాయిబాబా, సంజయ్ యాదవ్, కృష్ణారెడ్డి,పోల్కం గోపాల్, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వన్ టైం సెటిల్మెంట్ స్కీం ను వినియోగించుకోవాలి...

## - సబ్ కలెక్టర్ వికాస్ మహతో..

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిది
వన్ టైం సెటిల్మెంట్ స్కీం ను వినియోగించుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పట్టణ ప్రజలకు సూచించారు. బోధన్ క్లబ్ నిర్వాహకులు శనివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బకాయి ఉన్న బోధన్ క్లబ్ ప్రాపర్టీ టాక్స్ 19,99,252రూపాయల చెక్కును మున్సిపల్ అధికారులకు అందజేశారు. మున్సిపల్ మేనేజర్లు రమేష్, శ్రీనివాస్, క్లబ్ సభ్యులు ఉమేష్ షిండే, రుద్ర సత్యనారాయణ, రాజేందర్ లు ఉన్నారు.

